తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
బుధవారం
29 అక్టోబర్ 2025
సంపుటి 71
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## నీటి పారుదల ప్రాజెక్టులన్నింటిపై నివేదికలు సిద్ధం చేయండి

### - అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



- సిడిఎఈ కు సంబంధించి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి
- సీఆర్ పాటిల్ రాసిన లేఖపై విశ్లేషణ
- మంత్రి ఉత్తమ్ తో కలిసి సీఎం రేవంత్ సమీక్ష
- ప్రాజెక్టుల వారిగా విశ్లేషణలు జరగాలని ఆదేశం
- నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్ష

తరంగాలు న్యూస్, డెస్క్, అక్టోబర్ 28 : రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టులన్నింటిపైనా సమగ్రమైన అధ్యయనం పూర్తి చేసి నివేదికలను తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల వారిగా విశ్లేషణలు జరగాలని స్పష్టంగా చెప్పారు. 'కాంప్రహెన్సివ్ డ్యామ్ సేఫ్టీ ఎవల్యూషన్' కు సంబంధించి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఇటీవల రాసిన లేఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించిన ముఖ్యమంత్రి, అందుకు అనుగుణంగా ప్రాజెక్టుల వారిగా సమగ్రమైన వివరాలతో విశ్లేషణలు జరగాలని, రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపైనా స్టేటస్ రిపోర్ట్‌లను తయారు చేయాలని ఆదేశాలిచ్చారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. బ్యారేజీల మరమ్మత్తులకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు చెప్పారు. ప్రాజెక్టుల వారీగా రూపొందించే పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్ణయించారు. తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80 టీఎంసీల నీటిని తరలించడానికి వీలుగా ప్రాజెక్టుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని అధికారులకు సూచించారు. తుమ్మిడిహట్టి వద్ద చేపట్టాల్సిన ప్రాజెక్టుపై సమీక్షలో చర్చించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించే



విధంగా ఈ ప్రణాళికలు సిద్ధం కావాలని చెప్పారు. ఇందుకు పాత పనులను ఉపయోగించుకుంటూ ముందుకు వెళ్లేందుకు వీలుగా అంచనాలను తయారు చేయాలని సూచించారు. సుందిళ్లను మరమ్మత్తు చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## మాజీ మంత్రి హరీశ్ రావు ఇంట విషాదం

- హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూత
- హైదరాబాద్‌లోని నివాసంలో తుదిశ్వాస విడిచిన సత్యనారాయణ
- శోకసంద్రంలో హరీశ్ రావు కుటుంబ సభ్యులు



తరంగాలు న్యూస్, డెస్క్, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ ఈరోజు వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం ఉంచారు. ఈ విషయం తెలియగానే పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర రాజకీయ ప్రముఖులు ఆయన నివాసానికి చేరుకుని సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్నారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.





### సీఎం రేవంత్ సంతాపం ...

మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మరణ వార్త తెలియగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా సంతాప సందేశాన్ని విడుదల చేసింది. "మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు టీ హరీశ్ రావు గారి తండ్రి సత్యనారాయణ రావు మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. హరీశ్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### కెసిఆర్ నివాళులు ..

తన బావ సత్యనారాయణ భౌతికకాయానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న సత్యనారాయణ రావు పార్థివ దేహానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. అనంతరం హరీశ్ రావును, ఆయన తల్లి, తన ఏడో సోదరి అయిన లక్ష్మిని కేసీఆర్ పరామర్శించారు. సత్యనారాయణ రావు, కేసీఆర్‌కు స్వయానా బావ అవుతారు. ఈ సందర్భంగా తన బావతో ఉన్న అనుబంధాన్ని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### కేటీఆర్ శ్రద్ధాంజలి..

అదే విధంగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సత్యనారాయణ రావు భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా సత్యనారాయణ రావుకు నివాళులర్పించి, హరీశ్ రావు కుటుంబాన్ని పరామర్శించారు.

## కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు - బీజేపీ ఎంపీ అర్వింద్

- రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారన్న అర్వింద్
- కవిత చేపట్టిన 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు వెళ్తుందని వ్యాఖ్య
- ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామాను ఆమోదించాలని డిమాండ్





తరంగాలు న్యూస్, డెస్క్, అక్టోబర్ 28 : ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కవిత చేపట్టిన 'జనం బాట' యాత్రపై ఆయన తీవ్రంగా స్పందించారు. "అసలు కవిత ఎవరు? జాగృతి ఏంటి?" అని ప్రశ్నించారు. కవిత 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు దారితీస్తుందని, మూడు నాలుగేళ్లలో ఆమె ఆశయం నెరవేరుతుందని ఎద్దేవా చేశారు. గతంలో కాంట్రాక్టర్లు ఆమె వేధింపులకు భయపడి పారిపోయారని ఆరోపించారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఎదగకూడదనే కుటిల ఆలోచనతోనే కల్వకుంట్ల కుటుంబం బీసీ, ఎస్సీ, ఎస్టీల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపిందని విమర్శించారు. ఒక తరాన్ని .....

2

## ప్రభుత్వ పాఠశాలలో దారుణం

### - బాలికల టాయిలెట్‌లో రహస్య కెమెరాలు!

- కరీంనగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో దారుణం
- బాలికల టాయిలెట్‌లో రహస్య కెమెరాల గుర్తింపు
- గమనించి తల్లిదండ్రులకు చెప్పిన విద్యార్థినులు
- రంగంలోకి దిగి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




వివరాలు 2 లో..

## హైదరాబాద్‌లో కబ్జా నుంచి 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

- ప్రజావాణిలో ఫిర్యాదుల ఆధారంగా ఆక్రమణల తొలగింపు
- సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన
- హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కాపాడిన హైడ్రా
- చందానగర్ సర్కిల్ పరిధిలో 700 గజాల స్థలానికి ఫెన్సింగ్



వివరాలు 2 లో..

## జూబ్లీహిల్స్ ఖరీదైన ప్రాంతమే కానీ వారి బాధలు వర్ణనాతీతం : ఈటల రాజేందర్

- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దీపక్ రెడ్డి తరఫున ఈటల రాజేందర్ ప్రచారం
- జూబ్లీహిల్స్‌లో మురికి కాలువలు, దుర్వాసన, గతుకుల రోడ్లు కూడా కనిపిస్తాయన్న ఈటల
- బస్తీల్లోని ప్రజల బాధలు వర్ణనాతీతమన్న ఈటల




తరంగాలు న్యూస్, డెస్క్, అక్టోబర్ 28 : జూబ్లీహిల్స్ అంటే హైదరాబాద్ నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతమే అయినప్పటికీ, ఇదే నియోజకవర్గంలోని బస్తీల్లో ప్రజల బాధలు వర్ణనాతీతమని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేరుకే ఇది జూబ్లీహిల్స్ అని, కానీ ఇక్కడ కూడా మురికి కాలువలు, దుర్వాసన, గతుకుల రోడ్లు కనిపిస్తాయని అన్నారు. ఏ పేదవాడిని కదిలించినా తమను పట్టించుకునే వారే లేరని బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్‌ల విషయంలో నిన్న బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అదే గతి పడుతుందని అన్నారు. 40 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ ఎలా ఉందో.. ఇప్పుడు కూడా అలాగే ఉందని ఎద్దేవా చేశారు. మంత్రుల మధ్య ఏమాత్రం సమన్వయం లేదని ఈటల రాజేందర్ అన్నారు. మంత్రులకు డబ్బులు ...

2

# ప్రభుత్వ పాఠశాలలో దారుణం..

## - బాలికల టాయిలెట్‌లో రహస్య కెమెరాలు!








మొదటిపేజీ తరువాయి..
తరంగాలు న్యూస్, డెస్క్, అక్టోబర్ 28
కరీంనగర్ జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాల బాలికల టాయిలెట్‌లో రహస్య కెమెరాలు ఉండటం తీవ్ర కలకలం రేపింది. విద్యార్థినులే ఈ విషయాన్ని గమనించి బయటపెట్టడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. గంగాధర మండలంలోని కురిక్యాల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కొందరు బాలికలు సోమవారం తమ వాష్‌రూమ్‌లో అనుమానాస్పదంగా లైట్ వెలుగుతున్న ఓ పరికరాన్ని గుర్తించారు. అది రహస్య కెమెరా అని అనుమానించి వెంటనే తమ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఆగ్రహంతో పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ వెంటనే గంగాధర ఎస్సై వంశీకృష్ణ, చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్‌లకు సమాచారం అందించారు. పాఠశాలకు చేరుకున్న పోలీసులు, ఆధారాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖకు నివేదిక పంపినట్లు ప్రిన్సిపాల్ మీడియాకు తెలిపారు. బాలికల భద్రత కోసం జిల్లా కలెక్టర్ ఇప్పటికే అన్ని పాఠశాలల్లో 'స్నేహిత క్లబ్స్' వంటివి ఏర్పాటు చేశారని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

**గతంలోనూ ఇలాంటి ఘటనలు..**
**చర్యలు శూన్యం ...**

ఈ ఏడాది జనవరిలో బీఆర్ఎస్ మాజీ నేత, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందిన సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీలోనూ ఇలాంటి ఘటనే జరిగింది. అక్కడి హాస్టల్‌లోని బాత్రూమ్‌లలో రహస్య కెమెరాలు బయటపడటంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. అప్పట్లో క్యాంపస్‌ను సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నెరేళ్ల శారద, హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ నివేదిక ఆధారంగా కాలేజీని మూసివేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని, ప్రైవేట్ కళాశాలలకు కఠిన నిబంధనలు రూపొందించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఆ కేసులో వెంటిలేటర్ అద్దాలపై దొరికిన వేలిముద్రల ఆధారంగా ఇద్దరిని అరెస్ట్ చేసినప్పటికీ, కాలేజీ యాజమాన్యంపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రైవేట్ కాలేజీల కోసం కొత్త నిబంధనలు కూడా రూపొందించలేదు.

# కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు - బీజేపీ ఎంపీ అర్వింద్

మొదటిపేజీ తరువాయి..
మొత్తం అణగదొక్కిన చరిత్ర వారిదని మండిపడ్డారు. ఎమ్మెల్సీ పదవికి కవిత చేసిన రాజీనామాను వెంటనే ఆమోదించాలని బీజేపీ తరఫున మండలి ఛైర్మన్‌కు లేఖ రాస్తున్నట్లు అరవింద్ తెలిపారు. "రేవంత్ రెడ్డికి, కవితకు మధ్య ములాఖత్ ఏంటి? ఆమె రాజీనామాను ఎందుకు ఆమోదించడం లేదు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కవితతో రేవంత్ రెడ్డి కొత్త పార్టీ పెట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిద్దరూ బిజినెస్ పార్ట్‌నర్లు అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా, ఎమ్మెల్సీ కవిత 'జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర దాదాపు నాలుగు నెలల పాటు, వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు కొనసాగనుంది. ఈ పర్యటనలో తన తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా, కేవలం ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతోనే ఆమె ప్రజల్లోకి వెళ్లడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

# జూబ్లీహిల్స్ ఖరీదైన ప్రాంతమే కానీ వారి బాధలు వర్ణనాతీతం : ఈటల రాజేందర్

మొదటిపేజీ తరువాయి..
నంపాదించుకోవడానికి, దోచుకోవడానికే సమయం సరిపోతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా బీజేపీ మాత్రమే



కొట్లాడుతోందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెడితేనే చలనం వస్తుందని అన్నారు. ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోదీయే ప్రధానిగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మోదీ లేకపోతే దేశం అధోగతి పాలవుతుందనే భావన ప్రజల్లో ఉందని అన్నారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీ చాపకింద నీరులా విస్తరిస్తోందని ఆయన అన్నారు.

# హైదరాబాద్‌లో కబ్జా నుంచి 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు న్యూస్, డెస్క్, అక్టోబర్ 28 :
హైదరాబాద్ నగరంలో హైడ్రా పలు ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించింది. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల మేరకు, సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలిన అనంతరం హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, కర్మన్‌ఘాట్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కబ్జా చేశారంటూ స్థానిక అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. లే అవుట్‌లో పార్కు స్థలంగా చూపించి, ఆ తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారిణ జరిపి ఆక్రమణలను తొలగించారు. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఆక్రమణకు గురికాకుండా కాపాడినట్లు తెలియజేస్తూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. అదేవిధంగా, శేరిలింగంపల్లి జోన్,




చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్ నగర్ పేరుతో 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లే అవుట్ వేసింది. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాల కోసం కేటాయించారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన లే అవుట్‌లో కొందరు బడాబాబులు ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ప్లాటుగా మార్చారు. ఈ ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

# తన్నీరు సత్యనారాయణ రావుకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి దంపతులు



తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 28: మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం అనారోగ్యంతో స్వర్గస్తులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మాదేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుల మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డిలు మంగళవారం హైదరాబాదులోని కోకాపేటలో తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరీష్ రావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.

# 255 సర్వే నెంబరు లో కబ్జాలో ఉన్నటువంటి కుమ్మరి వృత్తిదారులకు వెంటనే పట్టాలు అందించాలి




తరంగాలు న్యూస్/ యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 28: నారాయణపురం రెవిన్యూ పరిధిలో గల ఉన్నటువంటి 255 సర్వే నెంబర్లు ఉన్న కుమ్మరి కుటుంబం సభ్యులందరికీ వెంటనే పట్టాలియాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేష్, కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు చిలువేరు అంజయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో మంగళవారం 10 గ్రామాల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల రాజకీయ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపెల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేశం, జిల్లా వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నారాయణపురం మండల నూతన అధ్యక్షుడు సిలువేరు సైదులు, ప్రధాన కార్యదర్శి చిలువేరు బిక్షపతి, కోశాధికారి కొత్తపెల్లి యాదయ్య, గౌరవ అధ్యక్షులు చిలివేరు (లారీ) బిక్షపతి, ఉపాధ్యక్షులు చిలువేరు యాదయ్య, నడికుడి నరసింహ, గుడిపల్లి శీను కార్యదర్శులు మిడిదొడ్డి మహేష్, చిలువేరు స్వామి, మరియు వృత్తిదారుల విభాగం మండల అధ్యక్షులు చిలువేరు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 3నెలలుగా అంధకారంలో అంబేద్కర్ చౌరస్తా

తరంగాలు న్యూస్ /ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 28 : ఇబ్రహీంపట్నం ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ ప్రాంగణంలో ఐమాక్స్ లైట్లు వెలగక మూడు నెలలు గడుస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టి పట్టనట్టుగా ఉంటున్నారని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు మాదరి శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ చౌరస్తా అంధకారంలో ఉందని పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఎన్నిసార్లు కమిషన్ కి వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినిత్యం హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు చౌరస్తాలో లైట్లు వెలగక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణికులు




ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే లైట్లు రిపేరు చేయాలని లేనియెడల మున్సిపల్ కార్యాలయం ముందు అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# మహిళ అదృశ్యం

తరంగాలు న్యూస్ / సంగారెడ్డి, అక్టోబర్ 29: జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన అలిగి క్రిస్టినా అనే మహిళ ఈనెల 26వ తేదీన రాత్రి అందాజా 2 గంటల సమయంలో ఇంట్లో నుంచి బయటికి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. ఇట్టి విషయమై ఆమె భర్త అలిగి నర్సింలు, తండ్రి నింగప్ప లు మంగళవారం జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మహిళ ఆచూకీ తెలిసినవారు జహిరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్- 8712661847, 8712656764, 8712656731 సమాచారం ఇవ్వాలని తెలిపారు.



# పోలీసుల త్యాగం స్ఫూర్తిదాయకం
## - ఎస్సై తకియుద్దీన్



తరంగాలు / తుర్కపల్లి, అక్టోబర్ 28 : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తుర్కపల్లి మండలంలోని రాంపూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించారు. అనంతరం పోలీసు అమరవీరుల స్ఫూర్తిని చాటుతూ సైకిల్ ర్యాలీ చేపట్టారు. మానవత్వ విలువలను పెంచే దిశగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై తకియుద్దీన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులైన పోలీసు అధికారులకు గౌరవపూర్వక నివాళులర్పించారు. వారి త్యాగాలు, అంకితభావం ప్రతి పోలీసు ఉద్యోగికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పోలీసు మిత్రులు కూడా తమ విధుల్లో క్రమశిక్షణ, అంకితభావాన్ని కొనసాగించాలని సూచించారు. కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాలకు బైక్ ర్యాలీ నిర్వహించి, గ్రామాలను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది భాగస్వామ్యంతో కూడిన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారిలో స్ఫూర్తిని నింపారు.

# సొంతింటితో పేదలకు ఆత్మగౌరవం
## - ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రం అందజేత



తరంగాలు / తుర్కపల్లి, అక్టోబర్ 28 : తుర్కపల్లి మండలం బిల్యానాయక్ తండాలో మంగళవారం ఒక లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాన్ని అందజేశారు. భూక్యా శిరీష నరేందర్ నాయక్ కు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాన్ని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడోత్ సుధాకర్ నాయక్, పంచాయితీ కార్యదర్శి సుప్రజ సంయుక్తంగా లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి సొంత స్థలంలో పక్కా ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గుగులోత్ తరుణ్ నాయక్, గోపాల్ నాయక్, నరేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం
## - టిపిసిసి కొత్తకుర్మ శివకుమార్



తరంగాలు / ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 28 : జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని టిపిసిసి నాయకులు కొత్తకుర్మ శివకుమార్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి చేతి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చూపిస్తున్న ప్రేమ, ఆదరాభిమానాలు ఎంతో సంతోషాన్ని కలిగించాయని, జూబ్లీహిల్స్ ఫలితాల్లో ప్రజలంతా కాంగ్రెస్ పక్షానే ఉన్నట్టు తేటతెల్లమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- ❖ క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపికైన సెయింట్ సావియో స్కూల్ విద్యార్థులు
- ❖ విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్





తొర్రూర్ అక్టోబర్ 28 తరంగాలు తొర్రూర్ కబడ్డి వాలిబాల్ పోటిల్లో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను మంగళవారం సెయింట్ సావియో ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ అభినందించారు. మహబుబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం చెర్లపాలెం గ్రామంలో ఇటివల జడ్. పి. హెచ్. ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఐ 69 వ క్రీడోత్సవాల్లో సెయింట్ సావియో స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ వాలీబాల్ పోటీల్లో పదిమంది విద్యార్థులు ఆటల్లో పాల్గొని గెలుపొందారు. ఇందులో ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పాల్గొన్న విద్యార్థుల కు 8 గోల్డ్ మెడల్స్ తో పాటు రెండు సిల్వర్ మెడల్స్ లభించాయి. దీంతో రవీంద్రనాథ్ గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతలు తెచ్చేలా మెదులుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో పాల్గొనాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు
## – సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శ్రమదానం



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 28,(తరంగాలు) : సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని హనుమకొండ దర్వాజా వద్ద గుంతల మయంగా ఏర్పడిన రోడ్లను సిపిఎం పార్టీ నాయకులు శ్రమదానం చేసి గుంతలను పూడ్చడం జరిగింది. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ నిత్యం ఏ రోడ్డు అనేకమంది ప్రయాణికులు కార్మికులు, రైతులు, కూలీలు ప్రయాణిస్తూ ఉంటారు. లోతైన గుంతలు ఏర్పడి నడవడానికి ఇబ్బందికరంగా ఉండేది. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అందరూ కలిసి గుంతలను పూడ్చడం జరిగింది. వెంటనే ప్రభుత్వం కల్పించుకుని రోడ్డును నిర్మించాలని తెలియజేశాడు. చాలా అధ్వాన పరిస్థితిలో రోడ్డు ఉండడం జరిగింది. కాలు పెడితే కాలు తీయని పరిస్థితిలో రోడ్డు ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. నిత్యం కూలీలు కార్మికులు వెళ్లే బాట ఇంత ధ్వసంగా ఉండడం దారుణం అన్నారు. అసలు పాలకులు ఉన్నారా లేరా అన్న ఆలోచన ఉందన్నారు. పురాతనమైన కట్టడాలు, చారిత్రిక కట్టడాల చుట్టూ రోడ్డు ఎంత దారుణంగా ఉండడం దారుణం అన్నాడు. గొప్పలు చెప్పుకునే పాలకులు మేము అది చేస్తున్నాం. ఇది చేస్తున్నామని చెప్పడం తప్ప అంతర్గత రోడ్లను పట్టించుకోవడం లేదన్నారు. ఏళ్లు గడుస్తున్న ఈ రోడ్డును బాగుచేసే నాథుడే లేదని అన్నాడు. రోడ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గ్రామాలలో ఇలాంటి రోడ్ల గుంతలు ఏర్పడి అనేకం ఉన్నాయని. ప్రభుత్వం వెంటనే పట్టించుకోని గుంతల మయంగా ఏర్పడిన రోడ్లను మరమతు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్ ,నల్ల తీగల శ్రీను టౌన్ కార్యదర్శి సాకి నరసింగం, గుడిసెల కమిటీ కార్యదర్శి తాటికాయల రేణుక, వీరితోపాటు పార్టీ సభ్యులు ముత్యాల కోమల, ఇల్లందుల భారత లక్ష్మి ,గబ్బెట కొమురయ్య, బంగారు చిరంజీవి, ఎండి అలీమ్ ,వెంకటేష్, కాట శ్రీను, రజిత, ఆకోజు సిద్ధూ, బొడ్డు సమ్మయ్య, దుద్దుల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# యంత్రీకరణ కోసం దరఖాస్తులు..

- ❖ రాయితీపై వ్యవసాయ పనిముట్లు..
- ❖ వ్యవసాయ అధికారి బి .వెంకన్న



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 28, తరంగాలు: కేసముద్రం మండల రైతులు వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండలానికి 2025-26 ఆర్థిక సంవత్సరంకు గాను వ్యవసాయ శాఖలో సబ్ మిషన్ అన్ ఆగ్రికల్చర్ మెకనైజేషన్" (స్మాల్) పథకం ద్వారా సబ్సిడిలో వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని, ఇందులో బ్యాటరీ స్ప్రేయర్లు - 197, పవర్ స్ప్రేయర్లు - 36, రోటవేటర్లు - 13. సీడ్ కం ఫర్టి డ్రిల్స్ - 03 డిస్క్ హారో / కల్టివేటర్స్ / కేజ్ వీల్స్ / ఎంబి -ప్లవ్స్ - 18, బండ్ ఫార్మర్స్ - 01, పవర్ వీడర్స్ - 01, బ్రష్ కట్టర్స్ - 03 పవర్ టిల్లర్స్ - 02 మరియు స్ట్రా బౌలర్స్ - 02 అందుబాటులో ఉన్నాయని ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం రాయితీతో, మిగితా రైతులకు 40 శాతం రాయితి పై కలవని మండల వ్యవసాయ అధికారి వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావలసిన పత్రాలు- పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ అర్ సి తో పాటు దరఖాస్తు ఫారం నింపి, మండల వ్యవసాయ కార్యాలయంలో సమర్పించి సద్వినియోగం చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి, కేసముద్రం బి వెంకన్న ఈ సందర్భంగాపేర్కొన్నారు. రైతులు నవంబర్ ఒకటవ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాల కోసం ఏఈఓ లను సంప్రదించాలని తెలిపారు.

# ఉద్యాన పంటలను పరిశీలించిన జిల్లా ఉద్యానాధికారి



తరంగాలు న్యూస్, పాలేరు : పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల పరిధిలో కూసుమంచి, గట్టుసింగారం గ్రామాలలో ఉద్యాన పంటలైన అరటి, డ్రాగన్ ఫ్రూట్, అయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి ఎం. వి. మధుసూదన్ సందర్శించారు. రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగు వివరాలను తెలుసుకున్నారు. అలాగే సాగులో మరిన్ని మెలుకువలను వివరించి, ఉద్యాన పంటల ద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. అలాగే రైతులకు ఉద్యాన పంటల పట్ల గల ఆసక్తి, సాగు విధానం పై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాలేరు ఉద్యాన అధికారిణి పి. అపర్ణ, రైతులు గడ్డి సత్యనారాయణ రెడ్డి, చినుమోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో నర్సాపూర్ ఎకో పార్క్ కాటేజీలు ప్రారంభం

- అటవీశాఖ మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా ప్రారంభం
- టూరిస్టుల కోసం 42 కాటేజీలు సిద్ధం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 28 : మెదక్ జిల్లా నర్సాపూర్ లో నూతనంగా నిర్మించిన ఎకో కాటేజీలను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్న కాటేజీలను మంగళవారం డీఎఫ్ఓ జోజి అటవీ శాఖ సిబ్బందితో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నర్సాపూర్ ఎకో పార్క్ కాటేజీలు సాధ్యమైనంత త్వరగా యాత్రికులకు అందుబాటులోకి తీసుకు రావడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. నర్సాపూర్ ఎకో పార్క్ లో యాత్రికుల సౌకర్యార్థం సుమారు 42 పి.పి.పి మోడ్ లో అటవీ శాఖ, ప్రైవేట్ యాజమాన్య సహకారంతో కాటేజీలు నిర్మాణాలు పూర్తిచేసుకుని త్వరలో యాత్రికులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. నర్సాపూర్ ఎకో పార్క్ ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుందని, చూడ చక్కని ప్రాంతంగా యాత్రికుల మనుసును కట్టిపడేస్తుందని ఆయన అన్నారు. ఎంతోమంది ప్రకృతి ప్రేమికులు, యాత్రికులు సెలవు రోజుల్లో నర్సాపూర్ ఎకోపార్క్ సందర్శించి ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో ఆ రోజంతా సంతోష దాయకంగా గడుపుతారని, మరింత సౌకర్యాలు యాత్రికులకు కల్పించాలని ఉద్దేశంతో కాటేజీ నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బయోసైన్స్ ఫోరమ్ మెదక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం - జిల్లా విద్యాశాఖాధికారి రాధకిషన్




తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 28 : తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం మెదక్ జిల్లా ఆధ్వర్యంలో 2025 సంవత్సరం జరిగిన ప్రమోషన్లలో బయోసైన్స్ విభాగం నుంచి గెజిటెడ్ హెచ్ఎం యస్ జీ టీ నుండి బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందిన వారికి, జీవశాస్త్ర విభాగం నుంచి 2025 జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన బయోసైన్స్ ఉపాధ్యాయులకు మంగళవారం మెదక్ పట్టణం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న టెక్నాలజీ యుగంలో ఉపాధ్యాయులు అందరు డిజిటల్, టెక్నాలజీ ని కూడా తమ బోధనలో వాడుతూ శిక్షణల ద్వారా బోధనను మెరుగు పర్చు కోవాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బయో సైన్స్ ఫోరమ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ సైన్స్ పరీక్షను 10 వ తరగతి లో వేరు వేరుగా రీసల్ట్ వచ్చే విధంగా ఫీజికల్ సైన్స్ లో ఫెయిల్ అయిన వారు ఫిజికల్ సైన్స్, బయోసైన్స్ ఫెయిల్ అయిన వారు బయోసైన్స్ మాత్రమే రాసే విధానము ప్రభుత్వం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బయో సైన్స్ ఫోరమ్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి ఎ ఎస్ ఓ నవీన్ కుమార్, ఫోరమ్ కోశాధికారి రమణ కుమార్, జిల్లా బాధ్యులు అరుణ, చంద్ర శేఖర్, నాగరాజు, నశిరుద్దీన్, ప్రశాంతి, ఇందిర, సృజన, శ్రవణ్, వివిధ మండలాల బాధ్యులు మహేందర్ రెడ్డి, రేఖ, గోపాలరెడ్డి, రాజారత్నం, అరుణకుమారి, మోహన్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల గురించి కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదం

- ఆనాడు విమానాల్లో విహరించి.. ఈనాడు ఆటోల్లో తిరుగుతున్న కేటీఆర్
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



హైదరాబాద్, అక్టోబర్ 28,తరంగాలు : బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ఆకాశంలో విమానాల్లో విహరించిన ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇవాళ అధికారం పోగానే ఆటోల్లో తిరగడం, ఆటో డ్రైవర్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రహమత్ నగర్ న్యూటన్ పబ్లిక్ స్కూల్ ప్రాంతంలోని వాడవాడలా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిందన్నారు. ఇందులో భాగంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించి, విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. పేద మహిళలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారిందని, ప్రభుత్వానికి మంచిపేరు వస్తున్నదన్నారు. అదేవిధంగా బడుగు,బలహీన వర్గాల పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు తదితర అనేక సంక్షేమ పథకాలను సక్సెస్ ఫుల్ గా అమలు చేస్తుంటే, చూసి ఓర్వలేని ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని బండి సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు.

సంక్షేమం అంటేనే కాంగ్రెస్ పార్టీ... కాంగ్రెస్ పార్టీ అంటే విలువల కోసం, ఇచ్చిన మాట కోసం పనిచేసే ప్రభుత్వం అని ప్రతిపక్షాలు గుర్తెరిగి మాట్లాడాలని ఆయన హితవు పలికారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసి, దండుపాళ్యం బ్యాచ్ లాగా దోచుకొని, దాచుకున్న ఘనత కేటీఆర్ కుటుంబానిదేనన్నారు. ప్రజల బాగు కోసం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ఈ నియోజకవర్గ ప్రజలపైనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీపై, ప్రభుత్వంపై అవాకులు, చెవాకులు పేలుతున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని బండి సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ ఇంటింటి ప్రచారంలో ఆయన వెంట ప్రముఖ సంఘ సేవకులు పీటర్ పాల్, మౌనిక, శ్యాం, బండి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ పై వ్యవసాయ పనిముట్లు

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల.



మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్ 28, తరంగాలు : జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరంకు గాను వ్యవసాయ శాఖలో సబ్ మిషన్ అన్ ఆగ్రికల్చర్ మెకనైజేషన్" (ఎస్ఎంఎఎం) పథకం ద్వారా సబ్సిడిలో వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని,ఇందులో బ్యాటరీ స్ప్రేయర్లు - 2496, పవర్ స్ప్రేయర్లు - 452, రోటవేటర్లు - 178. సీడ్ కం ఫర్టి డ్రిల్స్ - 36 డిస్క్ హారో/కల్టివేటర్స్ / కేజ్ వీల్స్ / ఎంబి - ప్లవ్స్ - 222, బండ్ ఫార్మర్స్ - 9, పవర్ వీడర్స్ - 17, బ్రష్ కట్టర్స్ - 33 పవర్ టిల్లర్స్ - 25 మరియు స్ట్రా బౌలర్స్ - 29 అందుబాటులో ఉన్నాయని ఎస్సీ, ఎస్టీ,మహిళా రైతులకు 50 శాతం రాయితీతో, మిగితా రైతులకు 40 శాతం రాయితి పై కలవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**కావలసిన పత్రాలు**

పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సి, తో పాటు దరఖాస్తు ఫారం నింపి సంభందిత మండల వ్యవసాయ కార్యాలయంలో సమర్పించి సద్వినియోగం చేసుకోగలరని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు

- నూతన రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన, వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగు చెయాలి.
- వరికి బదులుగా కూరగాయలు సాగు చెయాలి. జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న విస్తీర్ణం.
- పత్తి, మిరప లో అంతర పంటగా మునగ.
- బోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూర గాయలు, మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు
- ఎకరానికి లక్షన్నర ఆదాయం
- రైతులు పంట నమోదు చేసుకోవాలి, రైతుల అవగాహన కార్యక్రమం





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,అక్టోబర్.28, తరంగాలు: జిల్లా ఉద్యాన %ు% పట్టుపరిశ్రమ ఆధికారి జినుగు మరియన్న మంగళవారం కేసముద్రం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి రైతులు పంట మార్పిడి ద్వారా మార్కెట్ డిమాండ్ ఉన్న మునగ, కూరగాయలు, ఆకు కూరలు, పూలు, సీతాఫలం, నిమ్మ, జామ, బొప్పాయి, నేరేడు, పనసతో పాటు నూతన పంటలైన అవకాడో, డ్రాగన్ ఫ్రూట్, గాక్, బోడ కాకర మొదలైన పోషకాలు, ఔషధ గుణాలు ఉన్న వీటిని బోర్లు, బావుల కింద సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతులు తాము సాగు చేస్తున్న ఉద్యాన, మల్బరీ పంటలను రైతు భరోసా పోర్టల్ లో విస్తరణ అధికారుల ద్వారా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న, మార్కెట్ కమిటీ కార్యదర్శి అమరలింగేశ్వర రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధన్నసరి ముఖ్యకార్యనిర్వహణాధికారి గోపాల మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ధారావత్ రాజేందర్, ఉద్యాన విస్తరణ అధికారి బొమ్మగాని రమేష్, మండల రైతులు, పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణతోనే బీసీలకు రిజర్వేషన్లు

- బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్
- బీసీ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ తో మర్యాద పూర్వక భేటీ
- జాజుల శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరిస్తున్న బీసీ నేతలు



హైదరాబాద్, అక్టోబర్ 28,తరంగాలు : తరాలు మారినా..యుగాలు మారినా బీసీల తలరాతలు ఏ మాత్రం మారడం లేదని, స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ బీసీలు ఓట్లు వేసే యంత్రాలు గాను..జెండాలు మోసే కార్యకర్తలు గానే మిగిలిపోతున్నారని, దేశంలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని, సామాజిక న్యాయం జరగాలంటే అది రాజ్యాంగ సవరణతోనే సాధ్యమని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్ అన్నారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ను గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్ తో పాటు గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రరేష్ గౌడ్, బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మనిమంజరి, బీసీ మహిళా సంఘం నాయకులు పోశాల పద్మ గౌడ్ లు హైద్రాబాద్ లోని బీసీ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బీసీ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ గా నియమితులైన జాజుల శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బోనగాని యాదగిరి గౌడ్ మాట్లాడారు. బీసీలలో 136 కులాలున్నాయని, దేశ సంపదను సృష్టించే బీసీ కులస్తులు..దేశ సంపదలో వాటాను పంచుకోలేకపోతున్నారన్నారు. దేశ సంపదను 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులస్తులు సృష్టిస్తే..కేవలం 10 శాతం ఉన్న అగ్రవర్ణాల వారు ఆ సంపదను దోచుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి మూల కారణం చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడమేనన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాతో పాటు చట్ట సభలలో సైతం విద్యా, ఉద్యోగ, పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాలంటే తప్పనిసరిగా రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. పది శాతం ఉన్న అగ్రవర్ణాలు దేశాన్ని శాసిస్తుంటే..దేశ సంపదను సృష్టించేవారు బానిసలుగా బతకాల్సిన అవసరం లేదన్నారు. అందుకే మేమెంతో మాకంత వాటా అంటూ బీసీ సోదరులంతా రిజర్వేషన్ల సాధనకై పోరుబాట పట్టాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ జేఏసీ ఇచ్చే ప్రతి కార్యాచరణలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులను కలుపుకొని మరో స్వతంత్ర పోరాటాన్ని మించిన పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, బీసీ ప్రధానిగా చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ బీసీలకు రాష్ట్రాలలో, చట్టాలలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ ప్రతినిధి, 28 అక్టోబర్, తరంగాలు : ఎక్కడ అవినీతి ఉంటుందో ఆ వ్యవస్థకే వేరు కుళ్లు సోకిన విధంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, అందుకు అవకాశం ఇవ్వకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో విజిలెన్స్ ఎన్ఫోర్డ్మెంట్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు విజిలెన్స్ మనందరి బాధ్యత అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పై అవగాహన కల్పించడం, అటవీ శాఖ సహకారంతో విజిలెన్స్ అంశంపై విరివిగా మొక్కలు నాటడం, పబ్లిక్ సెక్టార్ , బ్యాంకులలో నైతిక పద్ధతులు, పారదర్శకతను ప్రోత్సహించడం, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, విజిలెన్స్ ఉద్యోగులు, విద్యార్థులతో వాకథాన్, ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై విద్యార్థులచే క్విజ్ పోటీలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత, పారదర్శకతను ప్రోత్సహించడంలో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులను పాల్గొనేలా చేయడం. అవినీతి అవకాశాలను తగ్గించడానికి వ్యవస్థలు, ప్రక్రియలను బలోపేతం చేయడం. అవినీతి రహిత సమాజం కోసం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై అవగాహన అవసరమని అన్నారు. దేశ సమగ్రత, చేసే పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, సంక్షేమ పథకాలను ప్రజలకందించి వాటి అమలు సక్రమంగా అమలయ్యేలా చూడడం, వాటిపై మరింత దృష్టి సారించాలన్నారు. అయితే ప్రజలకు జవాబు దారీతనంగా ఉన్నప్పుడు చేసే పనికి సార్ధకత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ విధుల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని, అవినీతికి అవకాశం ఇవ్వరాదన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ద్వారా రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, విజిలెన్స్ ఎన్ఫోర్డ్మెంట్ ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వర్థిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!

- ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు
- బైక్ ర్యాలీలతో హెూరెత్తిన కూసుమంచి
- వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ ఆర్ ఆర్ ఆర్





పాలేరు ఆర్సీ, 28 అక్టోబర్ (తరంగాలు) : వర్థిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళు..... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు ... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో కూసుమంచి లో హెూరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హెర్డింగ్ లతో నిండిపోయాయి ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. – ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో.... మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. – శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , తిరుమలాయపాలెం బెల్లం శ్రీను ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ హరినాథ్ బాబు పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కలకొండ నాయకుడు చింతపల్లి వెంకటయ్య గౌడ్



కల్వకుర్తి.అక్టోబర్ 28 తరంగాలు ప్రతినిధి : మాడుగుల మండలం కలకొండ గ్రామం చింతపల్లి వెంకటయ్య గౌడ్ భారీ వర్షాలు కురుస్తున్నంతో ప్రజలకు సూచనలు తెలియజేస్తూ చుట్టుపక్కలవాగులు, కాలువలు,నదులు రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్లొద్దని గ్రామాధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన కోరారు అలాగేనీరు అత్యధికంగా ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్లరాదు.నాలాలు,వాగులు ప్రవహిస్తున్న రహదారులు, రోడ్లు ప్రమాదాలకు నిలయాలని అలాంటి వాటిని దాటరాదనిచెట్లకింద పాడైన భవనాల కింద శిథిలావస్థలో ఉన్న భవనాల కింద ఉండకూడదని వర్షాకాలంలో కరెంటు స్తంభాలు ముట్టుకోవద్దని షార్ట్ తగిలే ప్రమాదం ఉందనినడుచుకుంటూ వెళ్లేవారు అండర్ డ్రైనేజ్ మెయిన్ హెూల్స్ఉంటాయి. కాబట్టిజాగ్రత్తలుపాటించండి.వర్షాలకు రహదారులు చిత్తడిగాఉంటాయి. కాబట్టివాహనాలునెమ్మదిగానడపాలి. అవసరమైతేనే ప్రయాణం చేయాలని కలకొండ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ప్రమాదాలు కాకుండా పై నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలి

- పదేళ్ల పాటుప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్రూం ఇవ్వలేని బిఆర్ఎస్ పార్టీ ఓట్లు అడగటం సిగ్గుచేటు
- వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని జహార్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు , చైర్మన్ జంగా







జూబ్లీహిల్స్,అక్టోబర్ 28,తరంగాలు : బ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు.మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా వెంగళరావు నగర్ డివిజన్ జవహర్ నగర్ కాలనీ లోని 212 బూత్ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు. పదేళ్లలో రేషన్ కార్డు ఇచ్చారా...? సన్న బియ్యం ఇచ్చారా...? డబుల్ బెడ్రూం ఇచ్చారా అని ప్రజలను అడిగితే ప్రజలే లేదు అని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పేదవారికి అండగా నిలిచే పార్టీ.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు కానీ బీఆర్ఎస్ నేతలు పదేళ్లు దోచుకున్నారు.ఆ దోపిడి భరించలేక ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తిరిగి తీసుకొచ్చారు. అభివృద్ధి,సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీనే జూబ్లీహిల్స్ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని నాకు నమ్మకం ఉంది. యువ నాయకుడైన మా అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఇక్కడి ప్రజలు గెలిపించి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది అన్నారు. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాతల ఆర్థికాభివృద్ధే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

## - ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి



రాయపర్తి,అక్టోబర్ 28,తరంగాలు: అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. రాయపర్తి మండలంలోని రాగన్నగూడెం,ఊకల్, కొడాపురం,పేరుకేడు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సరికొండ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు చూడాలన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడే టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే దాన్యం అమ్ముకోవాలని దళారుల వద్దకు వెళ్లి రైతులు నష్టపోవద్దన్నారు,గ్రేడ్ ఎ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389లు, గ్రేడ్ 2 రకానికి రూ. 2369 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం దాసు, ఏపీఎం రవీందర్,బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల ముఖ్య నాయకులు: పెండ్లి మహేందర్ రేడ్డి,మాచర్ల ప్రభాకర్,గోవర్ధన్ రేడ్డి, సుదర్శన్ రేడ్డి,చెవ్వ కాశినాధం, ఇల్లందుల బాగావాన్,నాగేశ్వరావు, ఎలగందుల మురళి, సురేందర్ రెడ్డి, భూక్యా పరమేష్, పెరికేడు గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు,ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూడిద రవి,రాగన్న గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పెండ్లి మొగిలి,,మండల పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన విద్యాధికారి వీరస్వామిని మర్యాద పూర్వకంగా కలిసిన కరెస్పాండెట్లు



పాలేరు ఆర్సీ, 28 అక్టోబరు (తరంగాలు) : కూసుమంచి మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాయల వీరాస్వామిని మంగళవారం ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్స్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి చేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకి సంబంధించిన యూ డైస్ ప్లస్,ఆపార్ డేటా ఎంట్రీ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరణ చేసి సహకరిస్తామని ఆయనకి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు చందన స్కూల్ బి.నాగార్జున, ప్రగతి విద్యాలయం కే. సీతారాములు, విద్యావికాస్ విద్యానికేతన్ దార చంద్రశేఖర్, విజన్ స్కూల్ ఎండీ అజ్జు (అజహరుద్దీన్) తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు తేవాలి - కల్వకుర్తి కమిషనర్ మహమ్మద్ షేక్

కల్వకుర్తి.అక్టోబర్ 28 తరంగాలు ప్రతినిధి : కల్వకుర్తి పట్టణం లోని బి.ఎస్.ఎన్.ఎల్. గ్రౌండ్ లో నిర్వహిస్తున్న 58వ ఖోఖో సీనియర్ బాలుర బాలికల క్రీడలను కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ముఖ్య అతిథులుగా పాల్గొని సందర్శించారు. పదిరోజులపాటు సాగిన ఈ క్యాంపుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వివిధ మండలాల నుంచి విచ్చేసిన విద్యార్థులకువారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్. డాక్టర్ శివరాం మాట్లాడుతూ ఖోఖో క్రీడాకారులు ఈ పది రోజులు కష్టపడి క్యాంపును విజయవంతం చేయాలని అదేవిధంగా ఈనెల 7న పెద్దపల్లి లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు కల్వకుర్తి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. కల్వకుర్తిలో నిర్వహిస్తున్న ఈ క్యాంపుకు తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తామని ఆయన తెలియజేశారు. అంతకుముందు విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేశారు .క్రీడలోఆడేటప్పుడు విద్యార్థులు జాగ్రత్తగా ఆడాలని ఎలాంటి గాయాల పాలు కాకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. డాక్టర్ శివరాం తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నేను కూడా చిన్నప్పుడు కోకో ఖోఖో ఆడేవాడినని ఈ క్రీడా అంటే నాకు ఎంతో ఇష్టమని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజర్ రాజు.నవీన్ పీడీలు పురం చంద్, ప్రకాష్ జగన్ పీఇటి లు, తెలంగాణ ఉద్యమకారులు కూనా స్కైలాబ్, తదితరులు పాల్గొన్నారు.





# కుల మతాల కచ్చితంగా గ్యార్మీ పండుగ సందర్భంగా అన్నదానాలు నిర్వహించడం అభినందనీయం

కల్వకుర్తి.అక్టోబర్ 28. తరంగాలు ప్రతినిధి : కల్వకుర్తి పట్టణం లోని కూరగాయల మార్కెట్ రోడ్డు లో జే.ఎన్.యూత్ ఆధ్వర్యంలో గర్మీ షరీఫ్ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదానమని,గ్యార్మీ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులు కుల మతాలకు అతీతంగా అన్నదానం కార్యక్రమాలునిర్వహించడంఅభినందనీయమని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. గ్యార్మీ పండుగ మాసంలో ముస్లీం సోదరులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని తెలిపారు. యువజన,కుల సంఘాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల నిరుపేద ప్రజలతో పాటు అభాగ్యులకు ఒక పూట ఆకలి తీరుతుందని గ్యార్మీ పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జేఎన్ యూత్ సభ్యులను అభినందించారు. అంతకంటే ముందు జే.ఎన్. యూత్ సభ్యులు మార్కెట్ రోడ్డు నుంచి పట్టణంలోని మహబూబ్ సుభాని దర్గా వరకు ఊరేగింపు నిర్వహించి ప్రత్యేకపూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్, గోరటి శ్రీనివాసులు, నాయకులు మక్బూల్, పుస్తకాల రాహుల్, ముక్తాధర్, జేఎన్ యూత్ సభ్యులు అబ్దుల్ సాజిద్, జహీర్, మాసూమ్, రవూఫ్, ఇంతియాజ్, సాజిద్, షఫీ, ఫిరోజ్, రియాజ్, జిలాని, సమీ, అన్వర్, సమీర్, ఏజాస్, తదితరులు పాల్గొన్నారు.





# అధికారులు అలెర్ట్ గా ఉండాలి

- రానున్న రెండు రోజులు మొంథా తుఫాన్ ప్రభావం
- రాబోయే 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 28,తరంగాలు : రానున్న రెండు రోజులు మొంథా తుఫాన్ ప్రభావం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, అధికారులు అలెర్ట్ గా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి ప్రభుత్వ ఆదేశాల మేరకు వాతావరణ శాఖ హెచ్చరికల ననుసరించి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు జిల్లా ప్రత్యేక అధికారులు ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారుల తో ముందస్తు జాగ్రత్త చర్యల పై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కారణంగా ఖరీఫ్ సీజన్ లో తుఫాన్ ప్రభావాన్ని బట్టి రెండు రోజులు రైతులు వరి కోతలు చేపట్టవదని, ఇప్పటికే వరి కోతలు చేపట్టిన రైతులు వరి తడవకుండా తర్పాలిన్ తో కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ పరిధుల్లో పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో టాం టాం వేయించాలని, అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి రైతులకు ముఖ్య సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. జిల్లాలోని రైతుల పంట విస్తీర్ణం, ఆ విస్తీర్ణంలో ఏ పంటలు,ఏ మేరకు వేశారో కూడా మండల్ అగ్రికల్చర్ అధికారుల నివేదికలు తయారు చేయాలన్నారు. ద్వారా వాటి ఆధారంగా పిపిసి సెంటర్లకి వరి ధాన్యం, జొన్న,మొక్కజొన్న, కాటన్ ఏ మేరకు , ఏ ఏ పిపి సి సెంటర్లకు రావచ్చు అనేది ముందస్తు ప్రణాళికలు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నివేదికలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు రైతులకు వరి కోతల చేపట్టుటల్లో మెలకువలు తెలియజేయాలని, అదేవిధంగా పిపిసి సెంటర్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. పిపిసి సెంటర్ల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ఏ పి పి సెంటర్లకు ఎక్కువ మొత్తం ధాన్యం కొనుగోలు కు ఏ ఏ మండలాల నుండి రావచ్చు, ముందస్తు వరి కోతలు వచ్చే మండలాలకు గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. క్కువ ధాన్యం వచ్చే పిపిసి సెంటర్లను గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలన్నారు. పిపిసి సెంటర్లు రోడ్లకు ఇరువైపులా ఉండకూడదని రైతులకు రవాణా సౌకర్యం ఉండే ప్రాంతాలలో పి పి సి సెంటర్లు ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ కి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా తో ప్రణాళికల కు అనుకూలంగా పిపిసి సెంటర్లను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం పిపి సెంటర్లు 257 కాగా ఐకెపి సెంటర్లు 105 పిఎసిఎస్ 142 ఏపీ సీఎల్ 9, మెప్మా ఒకటి గా ఉన్నాయని ఈ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన తోపాటు ప్యాడి క్లీనర్స్, బాడీ మాయిచ్చర్ మిషన్స్ , టార్పాలిన్స్ గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, పిపి సెంటర్లలో ముందస్తు వైద్య సౌకర్యాల నిమిత్తం ఆశ వర్కర్ తో పాటు ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. డి సి ఎస్ ఓ కార్యాలయంలో హెల్ప్ డేస్ ఏర్పాటు చేసి హెల్ప్ లైన్ నెంబర్ 7995050785 ద్వారా రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అలర్ట్ గా ఉందని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి సంఘటన జరగకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఆర్టీసీ మరియు స్కూల్ పిల్లల విషయంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియపరుస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ మండలాల తహసిల్దార్ల, మరియు మండల అగ్రికల్చర్ అధికారుల, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,రైతులకు ఎలాంటి పంట నష్టం,ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డి సి ఓ నీరజ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎంవో సురేఖ, డి ఎం మార్కెడ్ రంజిత్, జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి,డి యం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్

తరంగాలు / సూర్యపేట, అక్టోబర్ 28: ఆయనకు చదవంటే ప్రాణం, విద్యార్థులు అంటే ఇష్టం, ఆయన జిల్లాకే బాస్. అయితేనేం విద్యార్థులు కనబడగానే తానొక ఉపాధ్యాయుడిగా మారిపోతాడు. ఆయనే మన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. ఆయన ఎక్కడికి వెళ్లినా తప్పనిసరిగా ఒక పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటిస్తే కానీ తృప్తి చెందడు. చదువే అన్నింటికీ మూలమని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రతిరోజు తన పర్యటనలో భాగంగా ఒక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు తానే ఒక ఉపాధ్యాయుడిగా మారతారు. ఇందులో భాగంగానే మంగళవారం ఆయన సూర్యపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. వెంటనే 4,5 తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. వారితో ఇంగ్లీషు చదివించి తెలుగులో అర్థాలను అడిగి తెలుసుకున్నారు. అంతటితో ఆగకుండా గణితంలో సంకలనం, వ్యవకలనం, గుణాంకాలను బోర్డు పై లెక్కలు చేయించి వారితోనే సమాధానాలు రాబట్టారు. ఒక ఉపాధ్యాయుడి మాదిరిగా ప్రతి విద్యార్థి నోట్ బుక్స్ తీసుకొని పరిశీలించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు సరైన సమాధానాలు చెప్పడం, చక్కగా రాయడం, మంచి ప్రతిభను చూపించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ సంతోషంతో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. "ఉపాధ్యాయులంటే ఇలా ఉండాలి, ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థులు చదువులోనే కనిపిస్తుంది. ఎప్పటికీ ఇలాగే బోధించండి. మంచి పేరు తెచ్చుకోండి" అని ఉపాధ్యాయులు ధర్మయ్య, నీరజ, సుధారాణి, వెంకన్నలను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తుండడం పట్ల దానివల్ల విద్యార్థులు బాగా చదువుతూ ఉండడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అభివృద్ధికి చదువే కారణం అని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ ప్రతి విద్యార్థికి కింది తరగతి నుండే చదవడం, రాయడం రావాలని, అలాగే




గణితం, ఇంగ్లీష్ లాంటి సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని, అప్పుడే ఉన్నత తరగతుల్లో ఆయా సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధిస్తారని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి పాఠశాలలో తాను వెళ్లినప్పుడు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించడం, ఉపాధ్యాయులకు ఆ విధంగా బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించడం చేస్తున్నారు .బాగా చదివే పిల్లలను ప్రశంసించడమే కాకుండా, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసి వారు ఇంకా బాగా చదివే విధంగా ప్రోత్సహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంట డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు ధర్మయ్య, ఉపాధ్యాయనీలు నీరజ, సుధారాణి, వెంకన్న ఉన్నారు.

# విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ




తరంగాలు / సూర్యాపేట, అక్టోబర్ 28 : ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సరియైన రీతిలో ప్రజలకు చేరే విధంగా అధికారులు పారదర్శకతతో, బాధ్యతగా విధులు నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని సూచించారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ క్షేత్రస్థాయిలో అధికారులు విధి నిర్వహణలో ఏమైనా తప్పు చేసిన, లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా అవకతవకలు జరిగిన లోతుగా విచారించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ టో ల్ ఫ్రీ నెంబర్ 14432 గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అనంతరం విజిలెన్స్ పోస్టర్ ను ఆవిష్కరించి అధికారులచే ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కె సీతారామరావు, విజిలెన్స్ అధికారులు దశరథ, రాంబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ తిరిగి ఏర్పాటు చేయాలి

## - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

తరంగాలు, యాదాద్రి భువనగిరి / అక్టోబర్ 28 : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదార్ సెంటర్ ను తిరిగి ప్రారంభం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సెంటర్లు లేక పోవటం వలన ఆవాస గ్రామలతో పాటు 31 గ్రామ పంచాయితిలు, నారాయణపురం వచ్చే ప్రజలు ఇంతకు ముందు ఆధార్ సెంటర్ ఉండి ఇప్పుడు ఆదార్ సెంటర్ లేదని తెలిసి ఇబ్బంది పడుతున్నారనీ, చుట్టు ప్రక్కల మండలాలకు పోతున్నా మునుగోడు, చౌటుప్పల్ కు పోయిన ఆధార్ సెంటర్లో పని అవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా చిన్నపిల్లలకు ఆదార్ ఫోటోలు దింపలన్న, సవరణలు చేయ్యలన్న, చేతి వేలు ముద్రలు, కండ్ల, ఏది కావాలన్నా ఆధార్ సంటర్ అవసరం ఉన్నది. కావున ఆదార్ సెంటర్ మంజూరు చేయించాలని కోరారు. అదేవిధంగా నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సమయపాలన పాటించేలా చూడాలని వినతి పత్రం లో కోరారు. గిరిజన ప్రాంతాలు, కొండ ప్రాంతాలలో నివసించే ప్రజలు ఎక్కువ ఉన్నందున నిత్యవసర సమస్య అయినా వైద్యము అందించి ఇక్కడ ప్రజలను ఆదుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాని కోరారు. అనంతరం పలుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నయాబ్ తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి



డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండీ అగ్బర్ అలీ, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, అంతటి స్వామి గౌడ్, వలిగొండ మాధవులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి గా డాక్టర్ దువ్వ నవీన్

తరంగాలు / యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 28 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అమ్ ఆద్మీ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షులు డాక్టర్ అన్సారీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ దువ్వ నవీన్ ని ఆమ్ ఆద్మి పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి గా ఎన్నుకున్నారు. త్వరలో దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని అందజేస్తామని డాక్టర్ అన్సారీ ఒక ప్రకటనలో తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు పూర్ణకుంభ స్వాగతం

## - కోటి దీపోత్సవంలో కూన శ్రీశైలం గౌడ్

తరంగాలు / కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్రాలయం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కోటి దీపోత్సవం కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది. ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన కూన శ్రీశైలం గౌడ్‌కు వేద పండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కార్తీకమాసంలో ప్రతి సంవత్సరం శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్రాలయం ఆధ్వర్యంలో గాజులరామారంలో కోటి దీపోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహిస్తారని కొనియాడారు. ఈ దైవ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు, ప్రజలు భారీగా తరలివచ్చి తమ భక్తిని చాటుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నిర్వాహకులు నందు పంతులు వారి మిత్రబృందం, యువజన కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, కూన రవీందర్ గౌడ్, మురళి గౌడ్, ప్రభు గౌడ్, దుగ్యాల ప్రసాద్, కూన రాఘవేంద్ర గౌడ్, రవి, వాస శ్రీనివాస్ గుప్తా, బిల్లా, భరత్, చిలుక, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తుఫాను ప్రభావం వల్ల రానున్న 3 రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలి

- 8.442 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తరంగాలు / మెదక్, అక్టోబర్ 28 : తుఫాను ప్రభావం వల్ల రానున్న మూడు రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డిఓ మహిపాల్ రెడ్డి డి.ఎస్.ఓ నిత్యానంద్, డి ఎం సి ఎస్.జగదీష్, తాహసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ శాఖ అధికారుల తో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పకడ్బందీ టీము వర్కుతో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చేయాలని సూచించారు. రానున్న మూడు రోజుల్లో తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు కోతలు వాయిదా వేయడం వల్ల ధాన్యం పాడవకుండా ఉంటుందని, కోతలు కోయకుండా ఉంటే పంట త్వరగా ఆరడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయాలని, ధాన్యం రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పలిన్స్ అందుబాటులో ఉంచాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. రాబోయే మూడు రోజుల్లో తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉందని, రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 8,442 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరింత వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అవినీతికి తావు లేకుండా సమర్థ పాలనే లక్ష్యంగా..

# విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు.. పోస్టర్ ఆవిష్కరణ

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

తరంగాలు / మెదక్, అక్టోబర్ 28 : మెదక్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో మంగళవారం సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు స్టేట్ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నిర్వహణలో భాగంగా విజిలెన్స్ డీఎస్పీ సతీష్ రెడ్డి సీ.ఐ లు నాగుల్, మీరా, ప్రశాంత్, హరికృష్ణ, విజిలెన్స్ ఏ.జీ కోటేశ్వర్ రెడ్డి, విజిలెన్స్ ఏ. ఓ లతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వారోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరమని, అవినీతి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రాస్పర్టీ అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై క్విజ్ పోటీలు, వాక్‌థాన్‌లు, మారథాన్‌లు, వీధి నాటకాలు, గ్రామసభలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకతతో కూడిన పని సంస్కృతిని నెలకొల్పేలా ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడి నిజాయితీగా సామాజిక బాధ్యతగా మెలగాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, మెదక్



జిల్లాలో జవాబుదారితనం పారదర్శకతతో కూడిన పాలనే లక్ష్యంగా ఈ ఆఫీస్ విధానాన్ని అమలు చేసి సమగ్ర పాలన దిశగా ముందుకు పోతున్నామన్నారు. అన్ని శాఖల కార్యకలాపాల ఫైల్స్ ఈ-ఆఫీస్ విధానం ద్వారా తీసుకురావడం వల్ల ఫైల్ మేనేజ్మెంట్ సిస్టం క్రమ పద్ధతిలో ఉండటమే కాకుండా ఉద్యోగి బదిలీపై వెళ్లినా కూడా మళ్లీ వచ్చే నూతన ఉద్యోగికి శాఖల పనితీరుపై అవగాహన కొరకు ఫైల్స్ భద్రంగా ఉంటాయి అన్నారు. అవినీతిని నిరోధించడంలో పౌరులందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**